ఆదివారమూ పని చేయనున్న బ్యాంక్‌లు

- బీమా సంస్థలు తెరిచి ఉంటాయి
- నేడు పనిదినమే..
- రెగ్యూలేటరీ సంస్థల ఉత్తర్వులు

ముంబయి : ఆర్థిక సంవత్సరం ముగింపు నేపథ్యంలో బ్యాంకులు, బీమా సంస్థలు, పన్ను సంబంధిత కార్యాలయాల విభాగాలు పని చేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. 2023-24 ముగింపు నేపథ్యంలో శనివారం, ఆదివారం కూడా దేశ వ్యాప్తంగా అన్ని బ్యాంకులు, బీమా సంస్థల కార్యాలయాలు, శాఖలు తెరుచుకుని ఉండేలా రెగ్యూలేటరీ సంస్థలు ఉత్తర్వులు జారీ చేశాయి. ప్రభుత్వ లావాదేవీలకు, ఇతరత్రా చెల్లింపులకు, ట్యాక్స్ చెల్లింపులకు ఆటంకం లేకుండా ఆర్‌బిఐ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ, ప్రయివేటు రంగంలోని 33 బ్యాంక్‌లు పని చేసేలా ఆర్‌బిఐ ఉత్తర్వులు జారీ చేసింది. నెఫ్ట్, ఆర్‌టిజిఎస్‌తో పాటు చెక్ క్లియరెన్సులు తదితర సేవలు యథాతథంగా కొనసాగుతాయి. వీటితో పాటు స్పెషల్ డిపాజిట్ స్కీమ్, పిపిఎఫ్, కిసాన్ వికాస్ పత్ర, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాల్లో డిపాజిట్లను స్వీకరిస్తారు. అయితే బ్యాంక్‌ల్లో సాధారణ సేవలు అందుబాటులో ఉంటాయా..? లేదా అనేది స్పష్టం చేయలేదు. 2023-24లోనే ప్రభుత్వ లావాదేవీలు జరిగినట్లుగా వివరాలు లెక్కలోకి రావాలన్నదే దీని వెనక ప్రధాన ఉద్దేశ్యమని ఆర్‌బిఐ పేర్కొంది. ఆర్‌బిఐ తరహాలోనే ఇన్సూరెన్స్ రెగ్యూలేటరీ సంస్థ ఐఆర్‌డిఎఐ సైతం బీమా సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. పాలసీదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మార్చి 30, 31న కార్యాలయాలు తెరిచి ఉంచాలని ఆదేశించింది. ఇందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించింది. మరోవైపు పన్ను సంబంధిత కార్యకలాపాలను పూర్తి చేసేందుకు మార్చి 30, 31న తమ శాఖలన్నీ పని చేస్తాయని ఆదాయ పన్ను విభాగం ఇటీవలే స్పష్టం చేసింది. కాగా.. ఏప్రిల్ 1న మాత్రం రూ.2వేల నోట్ల మార్పిడిని నిలిపివేస్తున్నట్లు ఆర్‌బిఐ పేర్కొంది.

జల'కళ' ఏదీ?

- బిల్లులు రాక పనులు ఆపేసిన కాంట్రాక్టర్లు
- 12శాతం లక్ష్యం దాటని బోర్లు

'జలకళ' ప్రచార చిత్రం (ఫైల్)

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బీడు భూములకు నీటి వసతిని కల్పించేందుకు ఉచితంగా బోరుబావులను తవ్వించి పేదరైతులను ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన వైఎస్సార్ జలకళ పథకం ఆచరణలో కలతప్పింది. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రెండు లక్షల బోర్లను ఉచితంగా తవ్వి విద్యుత్ కనెక్షన్ ఇస్తామని, ఇందుకుగాను ప్రతి నియోజకవర్గానికి ఒక రిగ్గును ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెప్పింది. పేద రైతులను ఆదుకునేందుకే తమ ప్రభుత్వం వైఎస్సార్ జలకళను చేపట్టిందని 2020 సెప్టంబర్ 28న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారు. బోర్లు వేయడమే కాదు విద్యుత్ సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇందుకోసం రైతులనుండి దరఖాస్తులను తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2,32,789 మంది రైతులు వైఎస్సార్ జలకళ పథకానికి దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వం ఇప్పటిదాకా కేవలం 23,115 బోరుబావులను మాత్రమే తవ్వించింది. అంటే లక్ష్యం 12శాతం దాటని పరిస్థితి. మొదటి ఏడాదిలోనే వైఎస్సార్ జలకళ పథకంలో బోర్లుతవ్విన కాంట్రాక్టర్లకు బిల్లులు అరకొరగా చెల్లించడంతో రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టర్లు బోర్లు తవ్వితే బిల్లులు రావని జలకళ పథకానికి మంగళం పాడేశారు. మొదట్లో విద్యుత్ కనెక్షన్‌ను ఉచితంగా ఇస్తామన్న ప్రభుత్వం ఆ తర్వాత విద్యుత్ కనెక్షన్‌ను రైతులే భరించాలనే నిబంధన పెట్టడంతో రైతులు కూడా ముందుకు రాని పరిస్థితి నెలకొంది. జలకళ కింద బోర్లు వేసుకున్న రైతుల్లో కేవలం 3,500 మందికి మాత్రమే విద్యుత్ మోటార్లను అమర్చారు. ప్రారంభించిన ఏడాదిలో బిల్లులు వస్తాయని ఆశించిన కాంట్రాక్టర్లకు ఇప్పటిదాకా బిల్లులు చెల్లించని పరిస్థితి నెలకొంది. చాలా నియోజకవర్గాల్లో బిల్లులు తామే ఇప్పిస్తామని మంత్రులు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకొని వేయించిన బోర్లకు ఇప్పటిదాకా బిల్లులను చెల్లించని పరిస్థితి నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టర్లకు రూ70 కోట్ల దాకా బిల్లులను చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు బిల్లుల కోసం అధికారులు, మంత్రులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్భాటంగా చేపట్టిన వైఎస్సార్ జలకళ పథకం లక్ష్యం 12శాతం మించని పరిస్థితి నెలకొంది.

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం సామాజిక బాధ్యత

- ఎఐఐఇఎ జాతీయ మాజీ కార్యదర్శి వేణుగోపాల్

సభలో మాట్లాడుతున్న ఎఐఐఇఎ జాతీయ మాజీ కార్యదర్శి కె వేణుగోపాల్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని ఆలిండియా ఇన్సూరెన్సు ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) జాతీయ మాజీ కార్యదర్శి కె వేణుగోపాల్ అన్నారు. ప్రభుత్వ రంగం ఉంటేనే హక్కులు ఉంటాయని, అందుకోసం అన్ని వర్గాల ప్రజలనూ కలుపుకొని ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. విజయనగరంలోని రెవెన్యూ హోంలో శుక్రవారం ఎల్ఐసి బ్రాంచి అసిస్టెంట్, యూనియన్ నాయకుడు ఎం శ్రీనివాస్ ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వరంగ సంస్థల ప్రాధాన్యత అనే అంశంపై వేణుగోపాల్ మాట్లాడుతూ నేడు ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్న అతిపెద్ద ఇన్సూరెన్స్ సంస్థ ఎల్ఐసి అని, గుడ్ విల్ విషయంలో మొదటి స్థానంలో ఉందని చెప్పారు. ప్రధాని మోడీ గుజరాత్ సిఎంగా ఉన్న సమయంలో ప్రభుత్వ రంగ సంస్థలు చనిపోయిన సంస్థలు అని వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. ఇప్పుడు ఎల్ఐసి నుంచి డివిడెండ్ రూపంలో రూ.56 వేల కోట్లును మోడీ ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ఎల్ఐసిని కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని మోడీ ప్రభుత్వం చూస్తోందని, దానిని వ్యతిరేకించిన వారిపై కేంద్ర ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేసే విధానాలు అమలు చేస్తున్న బిజెపికి ఓటు వేశామంటే మన మనుగడను మనమే లేకుండా చేసుకున్నవారమవుతామని హెచ్చరించారు.

'మధ్యతరగతి ఉద్యోగులు- కర్తవ్యాలు' అనే అంశంపై మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ మాట్లాడుతూ మధ్యతరగతి ఉద్యోగులు మెరుగైన సమాజం కోసం ప్రజల్లో చైతన్యం, అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మనం ఉద్యోగాలు చేసి రాజ్యాంగం ద్వారా అనేక హక్కులు పొందుతున్నామని, నేడు బిజెపి పాలనలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నాయని వివరించారు. ప్రభుత్వ రంగ సంస్థలను, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో పలువురు ఎల్ఐసి యూనియన్ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏలూరు సిఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిఇఒ

వేసవి దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేయాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా
- ఏలూరులో ఎన్నికల స్ట్రాంగ్ రూమ్,
- కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - ఏలూరు

వేసవిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాలతోపాటు ఎన్నికల సామగ్రి పంపిణీ తదితర చోట్ల తాగునీరు, టెంట్లు వంటివి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అధికారులకు ఆదేశించారు. ఏలూరులో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్న సిఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, చింతలపూడి, పోలవరం, నూజివీడు, కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ఒకే ఆవరణలో ఉన్నందున ఆయా నియోజకవర్గాల ఓట్ల కౌంటింగ్‌కు వేర్వేరు సముదాయాల్లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత లేఅవుట్‌ను పరిశీలించారు. ఏర్పాట్లపై కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వివరించారు. ఓట్ల లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన భద్రతకు సంబంధించి జిల్లా ఎస్‌పి డి మేరీ ప్రశాంతి, ఇతర పోలీసు అధికారులకు సిఇఒ సూచనలు చేశారు. తొలుత పోలింగ్ పూర్తయిన తరువాత వచ్చే ఇవిఎంలు, ఇతర స్టాట్యూటరీ సామగ్రిని స్వీకరించేందుకు రిసెప్షన్ కేంద్రాల ఏర్పాట్లపై సమీక్షించారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు. ఎన్నికల ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై వచ్చే ప్రతికూల వార్తలను నమోదు చేసే విధానం, వాటి పరిష్కార తీరును ఆరా తీశారు. సి-విజిల్ పర్యవేక్షక విభాగాన్ని, నిఘా బృందాల కదలికలను పరిశీలించే కంట్రోల్ రూమ్ నిర్వహణా తీరును సిఇఒ పరిశీలించారు. అనంతరం ఎన్నికల కమిషన్‌కు రోజువారీ నివేదికలు పంపే విభాగాన్ని సిఇఒ సందర్శించారు.

లక్ష్మీనారాయణకు హారతి ఇస్తున్న మహిళలు

మద్యం, నగదు పంపిణీతో ఓట్లు వస్తాయనుకోవడం అవివేకం

- వివి లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - సీతమ్మధార (విశాఖపట్నం)

రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు మద్యం, నగదు వంటివి పంపిణీ చేస్తే ఓట్లు వస్తాయనుకోవడం అవివేకమే అవుతుందని జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపకులు, ఆ పార్టీ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వివి లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం జివిఎంసి 25వ వార్డు సీతంపేట దుర్గా గణపతి ఆలయం నుంచి ఆయన వాహన ప్రచార ర్యాలీ ప్రారంభమై ఊర్వశి జంక్షన్ వరకూ సాగింది. ఈ సందర్భంగా పలుచోట్ల ఆయన మాట్లాడుతూ తాను గెలిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. కొండవాలు ప్రాంతాల ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విశాఖ డ్రగ్స్ కేంద్రంగా మారడం బాధాకరమన్నారు. తాము త్వరలో మంచి మ్యానిఫెస్టోతో ప్రజల వద్దకు వస్తామని తెలియజేశారు. టార్చిలైట్ గుర్తుపై ప్రజలు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

పెరిగిన విదేశీ మారకం నిల్వలు..

ముంబయి : వరుసగా ఐదో వారం భారత విదేశీ మారకం నిల్వలు పెరిగాయి. మార్చి 22తేదితో ముగిసిన వారంలో 140 మిలియన్ డాలర్లు పెరిగి 642.63 బిలియన్ డాలర్లకు చేరయని ఆర్‌బిఐ శుక్రవారం వెల్లడించింది. బంగారం రిజర్వ్ నిల్వలు 347 మిలియన్ డాలర్లు పెరిగి 51.49 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఐఎంఎఫ్‌లో ఫారెక్స్ నిల్వలు 27 మిలియన్ డాలర్లు తగ్గి 4.66 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. 2021 అక్టోబర్‌లో ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 645 బిలియన్ డాలర్లతో ఆల్ టైం గరిష్ట స్థాయిని తాకాయి.

సరుకు రవాణాలో వాల్తేరు రైల్వే డివిజన్ రికార్డు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

సరుకు రవాణాలో ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ రికార్డు నెలకొల్పింది. గత రికార్డులన్నింటినీ అధిగమిస్తూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను ఈ నెల 26 నాటికి 75 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం మరికొద్ది రోజుల్లో ముగుస్తుందనగా రికార్డు నెలకొల్పడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గత ఆర్థిక సంవత్సరం 69.6 మిలియన్ టన్నుల సరుకు రవాణా జరగగా.. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మంగళవారం నాటికి 75.64 మిలియన్ టన్నుల సరుకు రవాణా జరిగినట్లు అధికారులు తెలిపారు. కొత్తవలస - కిరండూల్ మార్గంలో రికార్డు స్థాయిలో 22.88 మిలియన్ టన్నుల ఇనుప ఖనిజం లోడ్ చేయబడింది, ఇది గత సంవత్సరం కంటే 22.4 శాతం ఎక్కువ. వైజాగ్ పోర్టులో 20.66 మిలియన్ టన్నులు, అదానీ గంగవరం పోర్టులో 17.75 మిలియన్ టన్నులు లోడ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలు సహా అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ గత ఆర్థిక సంవత్సరం లోడింగ్ స్థాయిని మించి ఈ ఏడాది గణనీయమైన మెరుగుదల నమోదైంది. తాజా రికార్డు నేపథ్యంలో వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తాజా రికార్డు డివిజన్‌కు చారిత్రాత్మక మైలురాయి వంటిదన్నారు. సమన్వయం, వ్యూహాత్మక ప్రణాళికలు, కార్యకలాపాల సమర్థవంత నిర్వహణ వంటి అంశాలతో మంచి ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు.

షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ నుంచి ఐపిఒ

ముంబయి : షాపూర్జీ పల్లోంజీ గ్రూపునకు చెందిన నిర్మాణ, ఇంజినీరింగ్ కంపెనీ ఆప్కాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఐపిఒకు సిద్ధం అయ్యింది. ఇందుకోసం సెబీకి ప్రాథమిక పత్రాలు సమర్పించింది. ఈ ఇష్యూ ద్వారా రూ.7,000 కోట్ల నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులోని రూ.150 కోట్లు మూలధన వ్యయానికి, నిర్వహణ మూలధనం వ్యయం కోసం రూ.350 కోట్లు, రూ.500 కోట్లు రుణ చెల్లింపులకు ఉపయోగించనున్నట్లు ఆ సంస్థ పేర్కొంది.

బ్యాంక్‌ల జిఎన్‌పిఎలు 2.1 శాతానికి తగ్గొచ్చు

- కేర్ రేటింగ్స్ అంచనా

న్యూఢిల్లీ : వచ్చే ఆర్థిక సంవత్సరం 2024-25లో బ్యాంక్‌ల స్థూల నిరర్థక ఆస్తులు 2.1 శాతానికి పరిమితం కావొచ్చని కేర్ రేటింగ్ ఎజెన్సీ అంచనా వేసింది. 2023-24లో జిఎన్‌పిఎ 2.5-2.7 శాతంగా ఉండొచ్చని.. మొండి బాకీలు మెరుగుపడొచ్చని పేర్కొంది. అంతర్జాతీయ పరిణామాలకు తోడు నగదు లభ్యత మరింత కఠినతరం కావడం, రెగ్యూలేటరీలో మార్పుల వల్ల ఎన్‌పిఎలు తగ్గొచ్చని తెలిపింది. 2013-14లో 3.8 శాతంగా ఉన్న మొండి బాకీలు .. 2017-18 నాటికి ఏకంగా 11.2 శాతానికి ఎగిశాయి. ఆ తర్వాత అనేక పద్దులను మోడీ సర్కార్ పూర్తిగా రద్దు చేయడంతో క్రమంగా ఎన్‌పిఎలు తగ్గుతూ వస్తున్నట్లు కనిపించాయి.

TATA
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదు కార్యాలయం చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్‌సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400013
శాఖ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డో.నం: 54-15-4సి/1, 5వ అంతస్తు, అరికె గల్లెరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీసు రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ భవనం, విజయవాడ-520008

స్థిరాస్తి యొక్క అమ్మకం కొరకు నోటీసు

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువుతూ రూల్ 8(6) క్రింద)

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు రూల్ 9(1) తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్ఎఫ్ఎల్)కి తనఖాగా ఉంచబడిన స్థిరాస్తిని క్రింద వివరించిన స్థిరాస్తిని గురించి సాధారణ ప్రజలుకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత లేదా వారి చట్టపరమైన వారుసులు/ప్రతినిధులు (రుణగ్రహీతలు)లకు దీని ద్వారా నోటీసు ఇవ్వడింది. టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క ఆధీకృత అధికారి తీసుకున్న స్వాధీనం **18.04.2024**న దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు బకాయిలను రికవరీ చేయడానికి **"ఎక్కడ ఉందో అలాగే ఉంది" మరియు "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది"** ఆధారంగా. రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ దిగువన పేర్కొనబడ్డాయి. ఏదైనా వాయిదా/విక్రయాలు నిలిపివేయబడినప్పుడు, పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్/ఆస్తి దీని ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఇ -వేలం 18.04.2024న మ. 2గం.లకు . ఇ-వేలంలో పాల్గొనదానికి ఇఎమ్‌డి యొక్క డిమాండ్ డ్రాఫ్టును కలిగి ఉన్న సీల్డ్ ఎన్వలప్‌ను టిసిహెచ్ఎఫ్ఎల్ ఆధీకృత అధికారికి బ్రాంచ్ అడ్రసు: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్, డోర్ నెం. 54.15.4సి/1, 5వ అంతస్తు, ఆర్.కె. గల్లెరియా శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్డు, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 మరియు **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**, ప్లాట్ నం.3 నుండి 6, నాలుగవ అంతస్తు, ఆటో ప్లాజా, రోడ్డు నం.3, బంజారా హిల్స్, హైదరాబాద్-500034 వద్ద **16.04.2024, సా.5గం.ల లోపు సమర్పించాలి.**
క్రింద వివరించిన క్షుప్త వివరాల ప్రకారం సురక్షి ఆస్తి/ స్థిరాస్తి విక్రయం **"పరిస్థితి ఉన్న చోటనే"** ఉంటుంది.

క్ర.సం	లోన్ అకౌంట్ నెం. మరియు శాఖ	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) చట్టపరమైన వారసులు/ న్యాయ ప్రతినిధి/తనఖాదారు(లు) పేర్లు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వ్ మొత్తం	బయానా మొత్తం	స్వాధీనతా విధానం
1.	9556128	శ్రీ. సత్యనారాయణ సలాది, వెంకటలక్ష్మి సలాది	రూ.2,11,81,849/- (రెండు కోట్ల పదకొండు లక్షల ఎనభై ఒక్క వేల ఎనిమిది వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు 20.05.2023	రూ.3,40,00,000/- (మూడు కోట్ల నలభై లక్షల రూపాయలు మాత్రమే)	రూ.34,00,000/- (ముప్పై నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)	లాంఛన ప్రాయం

స్థిరాస్తి వివరణ: విశాఖపట్నం రిజిస్ట్రేషన్ ఉపజిల్లా మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వాల్తేర్ వార్డు యొక్క టి.ఎస్.నం.52/1బి/1ఎ, బ్లాక్ నం.4 ద్వారా కవర్‌చేయబడిన మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ శ్రీ సలాది సత్యనారాయణ పేరు మీద ఉన్న సైట్ కొలత 600 చ.గ.లు. లేదా 501.678 చ.మీ.లు. తో కలిపి దానిపై ఎ.ఐ.షీట్స్ షెడ్ బేరింగ్ డో.నం.8-1-63/29/1, ఆస్తి ట్యాక్స్ మూల్యాంకనం నం.100002/71524, తో విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నం.112213ఎ304 297177, తేది : 24.12.1948న డిటిపి యొక్క వైడ్ ఎల్.పి.నం.11/1948 ఆమోదించబడిన లే అవుట్ ప్లాట్ నం.20 భాగం, **హద్దులు : తూర్పు :** పెదవాల్టేర్ గ్రామానికి దారితీసే రోడ్డు, **పడమర :** చల్లా వీర వెంకట సీతారామరెడ్డి మరియు ఇతరులకు చెందిన మిగిలిన సైట్, **ఉత్తరం :** డాక్టర్స్ కాలనీకి దారితీసే 50 అ.లు. వెడల్పు రోడ్డు, **దక్షిణం :** కరకచెట్లు రోడ్డు.

7.	10626638	శ్రీ.ప్రదీప్ కుమార్ శర్మ, శ్రీమతి. పూన శర్మ	రూ.8,88,149/- (ఎనిమిది లక్షల ఎనభై ఎనిమిది వేల ఒక వందా నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు 12-12-2022	రూ.11,65,000/- (పదకొండు లక్షల అరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)	రూ.1,16,500/- (ఒక లక్షా పదహారు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ : విశాఖపట్నం జిల్లా మరియు భీమునిపట్నం సబ్ రిజిస్ట్రేషన్ అధికార పరిధి, పద్మనాభం మండలం, బుడ్డివలస గ్రామం, బాబిరాజు తాళ్లవలస పంచాయతీ యొక్క సర్వే నం.55/1పి ద్వారా కవర్‌చేయబడిన మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ శ్రీ.ప్రదీప్ కుమార్ శర్మ పేరు మీద ఉన్న రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.2180/2019 ఖాళీ సైట్ కొలిచే పరిధి 200 చ.గ.లు. (లేదా) 167.22 చ.మీ.లు. తేది : 11.04.2018న ఉదా వైడ్ ఎల్.పి.నం.30/2018 ద్వారా ఆమోదించబడిన "పేరమ్స్ ఆదిత్య లహరి" బ్లాక్-ఇ లో ప్లాట్ నం.77, మరియు క్రింది విధమైన హద్దులు : **సరిహద్దులు : తూర్పు :** ఎల్.పి.నం.87/2017 లో ప్లాట్ నం.149, **దక్షిణం :** ప్లాట్ నం.78, **పడమర :** 40 అ.లు. లే అవుట్ రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నం.76, **కొలతలు : తూర్పు :** 30 అ.లు. (లేదా) 9.144 మీ.లు., **దక్షిణం :** 60 అ.లు. (లేదా) 18.288 మీ.లు., **పడమర :** 30 అ.లు. (లేదా) 9.11 మీ.లు., **ఉత్తరం :** 60 అ.లు. (లేదా) 18.288 మీ.లు.

వేలం వద్ద, సాధారణ ప్రజలు వ్యక్తిగతంగా వారి బిడ్(లు) దాఖలు చేయుటకు ఆహ్వానించదమైనది
రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) ఈ నోటీసు ప్రచురించిన 15 రోజులలోపు మొత్తం బకాయిలను తదుపరి వడ్డీతో చెల్లించడానికి ఇక్కడ చివరి అవకాశం ఇవ్వబడింది. లేని పక్షంలో స్థిరాస్తి షెడ్యూల్ ప్రకారం విక్రయించబడుతుంది. పైన పేర్కొన్న విధంగా చెల్లించాల్సిన మొత్తం, వడ్డీ మరియు ఖర్చులు (అమ్మకపు ఖర్చుతో సహా) పైన పేర్కొన్న మొత్తాన్ని 'అధీకృత అధికారికి టెండర్ చేస్తే ఇ వేలం నిలిపివేయబడుతుంది లేదా అటువంటి సురక్షితమైన రుణం, వడ్డీ మరియు ఖర్చులు చెల్లించినట్లు ఇ-వేలం తేదీకి ముందే అతని సంతృప్తికి రుజువు ఇచ్చినట్లయితే.
ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ అమ్మకానికి సంబంధించి ఏ విధమైన విధిని కలిగి ఉన్నా, అయితే, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వేలం వేయాలి, అమ్మిన ప్రవచనంలో ఆసక్తిని సంపాదించడానికి కొనుగోలుదారుడు ప్రయత్నిస్తాడు.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో సూచించిన షరతులకు లోబడి ఉండవలెను మరియు తదుపరి షరతులు అనుసరించవలెను:
గమనిక : ఇ-వేలం 18.04.2024న మ.2.00గం.ల నుండి 3.00గం.ల మధ్యన ప్రతి 10 నిమిషాల పొడగింపుతో పోర్టల్ http://bankauctions.in/ ద్వారా జరుగుతుంది.
నియమాలు మరియు నిబంధనలు:
1) దిగువ షెడ్యూల్‌లో ప్రత్యేకంగా పేర్కొన్నట్లుగా క్రింది సంతకందారునికి ఉన్నంత సమాచారం మేరకు సరైనవి, కాని క్రింది సంతకందారుడు ఈ ప్రొక్లేమేషన్‌లో ఏదేని పొరపాటు, మిస్‌స్టేట్‌మెంట్ లేదా లోపానికి సమాధానం ఇవ్వరు. మొత్తం బిడ్ లేదా బిడ్డరుదారుకు ఏదేని వివాదాలు తలెత్తితే, ఆ లాట్ మళ్లి ఒకసారి వేలం కొరకు ఉంచబడును. **2)** ఆస్తిని రిజర్వు ధర కంటే తక్కువ ధరకు విక్రయించబడదు. **3) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (పది వేల రూపాయాలు) 4)** ఆస్తి కొనుగోలు కోసం సమర్పించిన అన్ని బిడ్‌లు పైన పేర్కొన్న విధంగా ఎర్నెస్ట్ మనీతో పాటు **"టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** కి అనుకూలంగా ఉండే డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా అందించబడతాయి. చెల్లించవలసిన శాఖ చిరునామా: ఎన్ఆఎఫ్‌టి/ ఆర్‌టిజిఎస్/ ఐఎమ్‌పిఎస్ ద్వారా ఇఎమ్‌డి కోసం, దయచేసి ఆధీకృత అధికారిని సంప్రదించండి. వేలం సఫలీకృతంకాని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగిఇవ్వబడును. **5)** అధికృతగల బిడ్డరుదారు బిడ్‌కు చట్టపరంగా అర్హతపొందినగా అన్నివిధాలా కల్పించిన ఏదేని లాట్ కొనుగోలుదారుగా ప్రకటించబడతారు మరియు తదుపరిగా అతని ద్వారా బిడ్ మొత్తం రిజర్వు ధర కంటే తక్కువగా ఉండరాదు. ఆఫర్‌చేసిన ధర సరిగాలేనట్లుగా స్పష్టంగా కనిపిస్తే అత్యధిక బిడ్ యొక్క క్షీణత అనుమతించుట ఆధీకృత అధికారి యొక్క విచక్షణ మేరకు ఉంటుంది. 6) రికార్డు అయిన కారణాల కొరకు అమ్మకమును వాయిదా వేయుట/నిలుపివేయుట అనునది 'ఆధీ